క్లుప్తంగా

అధ్వానంగా బైరంపల్లి రోడ్డు



మాగనూర్: మండలంలోని ఉజ్జెల్లి నుంచి బైరంపల్లి వరకు ఉన్న మట్టి రోడ్డు గుంతలు, కంప చెట్లతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దాదాపుగా మూడు కిలోమీటర్ల రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల రోడ్డుపై వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అక్రమంగా నదిలో ఇసుక తరలింపు

కృష్ణా: మండలంలోని ముడుమాల్‌లో వారం రోజులుగా రాత్రి, పగలు తేడా లేకుండా కృష్ణా నదిలోని ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను గ్రామానికి చెందిన వీఆర్‌ఏలు పలుమార్లు నిలవరించేందుకు ప్రయత్నించిన అక్రమార్కులు వారిపైనే దాడులకు తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా గత గురువారం రాత్రి ఓ ఇసుక ట్రాక్టర్‌ను నిలువరించడానికి వెళ్లిన సమయంలో ఆ ట్రాక్టర్ బోల్తా పడిందని, తెల్లవారే సమయానికి ట్రాక్టర్ యజమానులు అక్కడి నుంచి తరలించారని వీఆర్‌ఏ తెలిపారు. ఈ విషయంపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ముడుమాల్ గ్రామస్తులు కోరుతున్నారు.

అంబేడ్కర్ సంఘం మండల కార్యవర్గం రద్దు



నర్వ: అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడి పదవిని రద్దు చేస్తూ స్థానిక కర్రెమ్మ గుడి ఆవరణలో సంఘం నాయకులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో కొత్త అధ్యక్షుడి ఎన్నుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సర్పంచ్ సంధ్య, ఆంజనేయులు, వార్డు సభ్యులు గుడిసె శ్రీనివాసులు, నర్సిములు, మాసన్న, కట్ట అయ్యన్న, కురుమూర్తి, టీచర్ లక్ష్మణ్, కట్ట పెద్ద నర్సిములు, అడ్వకేట్ బండారు శ్రీనివాసులు, డాక్టర్ దేవదాసు, గోపాల్, డ్రైవర్ చంద్రయ్య, గణేష్, చిన్న వెంకటన్న, మేస్త్రీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇసుక టాక్టర్ పట్టివేత



ఊట్కూరు: మండలంలోని అమీన్‌పూర్‌లో శుక్రవారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాములు తెలిపారు. సామనూరుకు చెందిన శంకర్‌రెడ్డి ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా వీఆర్‌ఏలు ఎల్లప్ప, వెంకటప్ప, చౌడప్ప తమకు సమాచారం అందించడంతో ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వాలీబాల్ కిట్ వితరణ



నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ గ్రామ క్రీడాకారులకు శుక్రవారం ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్‌ను బహుకరించారు. ఏటా వేసవి సందర్భంగా క్రీడలను ప్రోత్సహించడానికి చేపట్టే కార్యక్రమంలో భాగంగా తొలి కిట్‌ను అందించినట్లు వారు తెలిపారు. జిల్లాలో అత్యధిక క్రీడాకారులు కల్గిన గ్రామంగా పేరున్న జాజాపూర్‌కు కిట్ అందచేయడంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. పీఈటీలు అనంతసేన, రమణ, రమేష్, లఖన్, రవి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత కోసం పోరుయాత్ర

మరికల్: దేశ సమైక్యత కోసం సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం పోరుయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ దేశ ప్రజాస్వామిక హక్కులు, ప్రజాతంత్ర వ్యవస్థ నిర్మాణం కోసం మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు కాస్త ఊరటగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కూడా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలికే వరకు పోరుయాత్ర ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాసన్న, నర్సములు, రఘు, భానుచందర్, శ్రీనివాసులు, బాలకిష్ట, ఆంజనేయులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..



ఆర్టీసీ డిపోలో..



మొగుల్‌మడ్కలో..



మాగనూర్‌లో..

మహనీయుడా.. వందనం

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు అంబేడ్కర్ అని పలువురు వక్తలు కొనియాడారు. అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాలను శుక్రవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, వివిధ ప్రజా సంఘాలు, గ్రామగ్రామాన అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరముందని తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



దామరగిద్దలో నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మాధవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ధన్వాడలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



నర్వలో మాట్లాడుతున్న నాయకులు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కృష్ణా తహసీల్దార్ కార్యాలయంలో..



మద్దూరులో..



మద్దూరు మండలం కొత్తపల్లిలో..



మరికల్‌లో పూలమాల వేస్తున్న నాయకులు



తీలేర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



సీఐటీయూ ఆధ్వర్యంలో..



జిల్లా పోలీసు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు తదితరులు



జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు



మక్తల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో..

సంతలో మౌలిక వసతులు కరువు



నిడుగుర్తిలో రోడ్డుపై కొనసాగుతున్న సంత

ఊట్కూరు: మండలంలోని నిడుగుర్తిలో ఆరు నెలలుగా ప్రతి శుక్రవారం వారంతపు సంత నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన చిరు వ్యాపారస్తులు కూరగాయలు, ఆట వస్తువులు, ప్లాస్టిక్ తదితర వస్తువులను విక్రయించేందుకు అధిక సంఖ్యలో వస్తున్నారు. వారికి కూర్చోవడానికి ప్రత్యేకమైన స్థలం లేకపోవడంతో చిన్నచిన్న రోడ్లపై కూర్చొని అమ్మకాలు సాగిస్తున్నారు. గ్రామపంచాయతీ వారు సరైన వసతులు కల్పించకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారస్తులు ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం వేలలో రోడ్లపై కూర్చొని క్రయవిక్రయాలు జరుపుతుండడంతో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనదారులు రోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సంతకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి ఇబ్బందులు తొలగించాలని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు కోరుతున్నారు.

ధన్వాడ పెద్ద చెరువులో చేపల వేట



చెరువులో చేపలు పడుతున్న మత్స్యకారులు

ధన్వాడ: మండల కేంద్రంలోని పెద్ద చెరువులో శుక్రవారం మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో చేపలను పట్టారు. రెండేళ్ల నుంచి చెరువులో చేపలు పట్టలేదు. చెరువులో కంపచెట్లు ఉండటంతో పాటు నీరు నిండుగా ఉండడంతో చేపలను పట్టేందుకు వలను వేస్తే కంపచెట్లకు తగిలి తెగిపోతుండటంతో చేపలు పట్టలేదని మత్స్యకారులు తెలిపారు. ఈ సారి చెరువులో నీరు తగ్గడంతో చేపలు పట్టేందుకు సిద్ధమైనట్లు సంఘం అధ్యక్షుడు నీరటి నర్సిములు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో సంద నర్సిములు, జీ నర్సిములు, శ్రీనివాసులు, భాస్కర్, రాములు, వెంకటేష్, ఆనంద్ పాల్గొన్నారు.



చేపలను చూపిస్తున్న మత్స్య సహకార సంఘం సభ్యులు

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని యాద్గీర్ రోడ్‌లో వెలసిన అయ్యప్ప ఆలయంలో శుక్రవారం స్వామివారి జయంతి వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మూల విరాట్ విగ్రహానికి వేద మంత్రోచ్చరణల మధ్య శరణ ఘోషలతో, భజన సంకీర్తనలతో పంచామృతాభిషేకం, ఆవు నెయ్యి, తేనే, పుష్పాభిషేకం చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు. సుబ్రహ్మణ్యం, వైష్టవి దేవి మాతకు విశేష పూజలను నిర్వహించి మహా మంగళ హారతి చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్, ఓంప్రకాశ్, సంతోష్‌కుమార్, అశోక్, బట్టిబాల్‌రాజ్, శ్రీధర్, శేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

హైదరాబాద్ తరలిన నాయకులు, అధికారులు



మద్దూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న అధికారులు



మాగనూర్ నుంచి..

మద్దూరు: హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేడ్కర్ భారీ విగ్రహావిష్కరణకు మండలంలోని దళితులు శుక్రవారం ఉదయం తరలివెళ్లారు. ఉదయం ఎంపీడీఓ విజయలక్ష్మి జెండా ఊపి బస్సును పంపించారు. ఈ బస్సుకు కోస్గి ఎంపీడీఓ వెంకటయ్య ప్రత్యేకాధికారిగా వ్యవహరించనట్లు ఆమె పేర్కొన్నారు. ఈ బస్సులోనే జిల్లా డీపీఓ మురళి కూడా వెళ్లారు.

మాగనూర్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో పాటు సర్పంచ్‌లు, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్యామలమ్మ, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలోని టీఆర్‌ఎస్ నాయకులు, దళిత సంఘాలు, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ నర్సప్ప, జెడ్పీటీసీ లావణ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను నేటి తరాలు గుర్తించేలా ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం హర్షణీయమన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు అయిన 1) డి జగదీశ్వర్ తండ్రి బస్వరాజ్, వయస్సు: 48 సం.లు, నివాసము: అల్లీరెడ్డిపల్లి గ్రామము, మద్దూరు మండలము, నారాయణపేట జిల్లా. 2) డప్పు శరణమ్మ భర్త దేవప్ప, వయస్సు: 50 సం.లు, నివాసము: మద్దూరు గ్రామము మరియు మండలము, నారాయణపేట జిల్లా. 3) బీనా బాయి భర్త సికిందర్, వయస్సు: 60 సం.లు, నివాసము: మద్దూరు గ్రామము మరియు మండలము, నారాయణపేట జిల్లా. 4) ఎ. అరుణ తండ్రి శేఖరప్ప, వయస్సు: 42 సం.లు, నివాసము: చెన్నారెడ్డిపల్లి (చెండేపల్లి) గ్రామము, మద్దూరు మండలము, నారాయణపేట జిల్లా. 5) ఆర్. బుచ్చమ్మ భర్త ఆర్. రాంరెడ్డి, వయస్సు: 62 సం.లు, నివాసము: కిందిగేరి, మద్దూరు గ్రామము, మద్దూరు మండలము, నారాయణపేట జిల్లా మరియు 6) ఆర్. ముకుంద రెడ్డి తండ్రి నారాయణరెడ్డి, వయస్సు: 51 సం.లు, నివాసము: కిందిగేరి, మద్దూరు గ్రామము, మద్దూరు మండలము, నారాయణపేట జిల్లా గార్లు. నారాయణపేట జిల్లా, మద్దూరు మండలము, మద్దూరు గ్రామ శివారులో గల వ్యవసాయ భూమి సర్వే నం. 188/అ. (ఎ.4-00 గు.లు), సర్వే నం. 188, (ఎ.3-00) మొత్తం విస్తీర్ణము ఎ.7-00 గుంటల భూమికి హక్కుదారులు. కాని మద్దూరు గ్రామ నివాసులైన 1) రెడ్డిగారి గోపాల్ రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి, 2) రెడ్డిగారి లక్ష్మి భర్త శ్రీనివాస్ రెడ్డి గార్లు ఇట్టి భూమిపై మహారాజ శ్రీ జూనియర్ సివిల్ కోర్టు, కోస్గి నారాయణపేట జిల్లా నందు తప్పుడు కేసు వేసి యున్నారు. ఇట్టి కేసు నెం. O.S.No. 3/2022, పై తెలిపిన వ్యక్తులు ఇట్టి భూమిపై ఎలాంటి హక్కులు లేకుండా ఇట్టి భూమిని ఇతరులకు అమ్మజూపుతున్నారని తెలిసినది. ఇట్టి కేసు కోర్టులో పెండింగులో ఉన్నది. కావున ఇట్టి భూములపై వారికి అమ్మడానికి ఎలాంటి హక్కు లేదు. కాబట్టి పై వారు అమ్మరాదు మరియు ఎవ్వరు కూడ ఇట్టి భూములను కొనరాదు. ఇట్టి భూములపై ఎవ్వరు కూడా ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని ఈ ప్రకటన ద్వారా హెచ్చరించడమైనది. ఒకవేళ ఏమైనా లావాదేవీలు జరిపినచో అందుకు గాను వారు బాధ్యులు అవుతారని మరియు చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరని ఈ ప్రకటన ద్వారా తెలుపనైనది.

Sd/- G. HANMANTHU B.A., LLB.,(Special)
Advocate
H.No.1-3-111/C, Rajendranagar, Mahabubnagar, Cell: 9000626912